క్లుప్తంగా

ఈరన్నస్వామికి విరాళాలు



దాతలకు బాండ్ అందజేస్తున్న దృశ్యం

కౌతాళం: ఉరుకుంద ఈరన్న స్వామి దేవాలయంలో చేపడుతున్న రాజగోపుర నిర్మాణానికి, అన్నదానం పథకానికి శుక్రవారం భక్తులు విరాళాలు అందజేశారు. ఆలయ అసిస్టెంట్ కమిషనర్ వాణి, ఆలయ ట్రస్టుబోర్డు చైర్మన్ నాగరాజ్‌గౌడ్ మాట్లాడుతూ.. రాజగోపుర నిర్మాణానికి మంత్రాలయం మండలం కల్లుదేవకుంటకు చెందిన కల్లుదేవకుంట విఖ్యాతరెడ్డి వారి కుటుంబ సభ్యులు రూ. 1,01,116, శాశ్వత అన్నదానం కోసం రూ.1,02,000 అందజేశారు. దాతలకు ఆలయ అధికారులు సంప్రదాయం ప్రకారం స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలను చేయించి స్వామి వారి తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలు, బాండ్ అందజేశారు. ఉప ప్రధాన అర్చకుడు పూజన్నస్వామి, ఉమేష్‌స్వామి పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం స్వాధీనం



పట్టుబడిన మద్యం, నిందితులను చూపుతున్న సెబ్ సీఐ హరికృష్ణ

ఆదోని రూరల్ : కర్ణాటక మద్యాన్ని అక్రమంగా తరలిస్తున్న ఇద్దరిని అరెస్టు చేసి మద్యం స్వాధీనం చేసుకున్నామని సెబ్ సీఐ హరికృష్ణ శుక్రవారం తెలిపారు. పట్టణంలోని డంప్ యార్డు వద్ద ఆదోనికి చెందిన బోయ సూర్య, బోయ నీలకంఠ, దుబ్బ నరసింహులు మోటార్ సైకిల్‌పై 18 కర్ణాటక మద్యం బాక్సులు రవాణా చేస్తుండగా గుర్తించి, ఇద్దరిని అరెస్టు చేయగా.. నరసింహులు పారిపోయాడని చెప్పారు. ముగ్గురిపై కేసు నమోదు చేసి మద్యం బాక్సులు స్వాధీనం చేసుకున్నామన్నారు.ఎస్‌ఐలు మధుసూదన్‌రెడ్డి, శివ, పీసీ శ్రీనివాసులు పాల్గొన్నారు.


నాడు-నేడు పనులు వేగవంతం చేయాలి



మాట్లాడుతున్న ఎంఈఓ మెయినుద్దీన్

కోసిగి: మండలంలోని రెండవ విడుత నాడు-నేడు కింద పాఠశాలల్లో జరుగుతున్న అదనపు గదుల నిర్మాణాలు వేగవంతం చేయాలని ఎంఈఓ మెయినుద్దీన్ ప్రధానోపాధ్యాయులకు సూచించారు. శుక్రవారం స్థానిక ఎమ్మార్సీ కార్యాలయం సమావేశ భవనంలో మండలంలోని రెండవ విడుత కింద ఎంపికైన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, నాడు-నేడు ఏఈ రంగరాజులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మండలంలో రెండవ దశలో 36 స్కూళ్లకు రూ.28 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. మండలంలోని మొత్తం 82 అదనపు గదులతో పాటు తాగునీరు, టాయిలెట్స్, కాంపౌండ్ వాల్, ఫర్నీచర్స్, తదితర వసతులు కల్పించాల్సి ఉందన్నారు. ఇప్పటి వరకు రూ.9కోట్లు ఖర్చు చేశామని, బడ్జెట్‌కు ఎలాంటి ఇబ్బందులు లేవని పనులు త్వరగా పూర్తి చేయాల్సిన బాధ్యత హెచ్‌ఎంలదేనన్నారు.

వైభవంగా పల్లకోత్సవం



బృందావన పల్లకీ ఊరేగిస్తున్న భక్తులు

మంత్రాలయం : రాఘవేంద్రస్వామి మఠంలో బంగారు పల్లకోత్సవం వైభవంగా సాగింది. శుక్రవారం ఊంజల మంటపంలో బృందావన ప్రతిమకు విశేష పూజలు చేపట్టి బంగారు పల్లకీలో కొలువుంచగా.. సేవా భక్తులు శ్రీమఠం ప్రాంగణంలో ఊరేగించారు. ధార్మిక సహాయక అధికారి వ్యాసరాజాచార్, బిందుస్వామి పాల్గొన్నారు.

నవోదయలో విజ్ఞాన్ జ్యోతి-4 కార్యక్రమం

ఎమ్మిగనూరురూరల్: మండల పరిధిలోని బనవాసి జవహార్ నవోదయ విద్యాలయంలో విజ్ఞాన్ జ్యోతి- 4వ దశ ప్రారంభమైనందున అనుసంధాన కార్యక్రమాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. విద్యాలయ ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ చందిరన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బనవాసి కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ లక్ష్మణ్ హజరయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విజ్ఞాన్ జ్యోతి కార్యక్రమానికి ఎంపికైన వంద విద్యాలయాల్లో బనవాసి ఉండటం సంతోషంగా ఉందన్నారు. విజ్ఞాన్ జ్యోతి కార్యక్రమం ద్వారా 9, 10 తరగతుల వారికి సైన్స్, టెక్నాలజీలో అత్యుత్తమ విద్యాబోధన అందించనున్నట్లు చెప్పారు. కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ లక్ష్మణ్ మాట్లాడారు. వైస్ ప్రిన్సిపాల్ బసవరాజ్, విజ్ఞాన్ జ్యోతి ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ పద్మజ, హరీష్‌కుమార్, రింకుశర్మ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

- 'నాడు-నేడు' రెండో విడతలో ప్రభుత్వ పాఠశాలల్లో జోరుగా సాగుతున్న అభివృద్ధి పనులు
- ఆదోని నియోజకవర్గంలోని 109 పాఠశాలలకు రూ.1,463.99 కోట్ల కేటాయింపు
- 38 పాఠశాలల్లో 162 అదనపు గదుల నిర్మాణానికి రూ.19.44కోట్లు వెచ్చింపు
- మంత్రాలయం నియోజకవర్గంలో రూ.29.08కోట్లతో, 53 పాఠశాలల్లో 245 అదనపు గదుల నిర్మాణం
- మౌలిక వసతుల కల్పనకు టిన్ కాంపోనెంట్ నిధుల మంజూరు
- త్వరలో పూర్తవనున్న పనులు

నాడు-నేడుతో ప్రభుత్వ పాఠశాలలకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వైభవం కల్పిస్తోంది. మొదటి విడతలో ఆదోని నియోజకవర్గంలోని పలు బడులు రూపుదిద్దడంతో పాటు విద్యార్థులకు వివిధ రకాల సౌకర్యాలు కల్పించింది. ప్రస్తుతం రెండో విడతలో భాగంగా ఆదోని నియోజకవర్గంలో 109 స్కూళ్లల్లో రూ.1,463.99 కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నారు. అలాగే.. 38 పాఠశాలల్లో 162 అదనపు గదులకు రూ.19.44కోట్లు ఖర్చు చేస్తోంది. అలాగే.. మంత్రాలయం నియోజకవర్గంలో రూ.29.08కోట్లతో, 53 పాఠశాలల్లో 245 అదనపు గదుల నిర్మాణాలు చేపడుతున్నారు. ప్రస్తుతం పనులు జోరుగా సాగుతున్నాయి. నిర్మాణాలు పూర్తయితే విద్యార్థులకు సౌకర్యాలు సమకూరడంతో పాటు గదుల కొరత తీరనుంది.

బడికి వైభవం



రూపుదిద్దుకున్న ఆర్‌ఆర్ లేబర్ కాలనీలోని పురపాలక ఉన్నత పాఠశాల



ఎస్‌ఎంహెచ్ పాఠశాలలో తరగతి గదుల నిర్మాణ పనులు

ఆదోని సెంట్రల్: విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పాఠశాలలో అన్ని వసతులను కల్పించేందుకు ప్రభుత్వం నాడు-నేడు పనులకు శ్రీకారం చుట్టింది. కార్పొరేట్ పాఠశాలల్లో కూడా ఆ స్థాయి వసతులు లేనట్లుగా రూపుదిద్దుతున్నారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తరగతి గదులు ఉండాలని ప్రభుత్వం మౌలిక వసతులతో పాటు తరగతి గదుల నిర్మాణాలకు పూనుకుంది.

తీరనున్న గదుల కొరత..

ఆదోని నియోజకవర్గంలో ప్రభుత్వ, ఎయిడెడ్, పురపాలక గురుకుల పాఠశాలలు మొత్తం 130 ఉన్నాయి. అయా పాఠశాలలో 57,421 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. నాడు-నేడు రెండవ విడతలో 109 పాఠశాలల్లో రూ.1,463.99 కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నారు. మొదటి విడతలో పనులను పూర్తి చేసుకున్న పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అదనపు తరగతి గదుల నిర్మాణాలు చేపట్టింది. ఒక్కో గది నిర్మాణానికి రూ.12 లక్షలు ఖర్చు చేస్తోంది. మొత్తం 38 పాఠశాలల్లో 162 అదనపు తరగతి గదుల నిర్మాణాలు జరుగుతున్నాయి. ఇందుకు ప్రభుత్వం రూ.19.44 కోట్లు ఖర్చు చేస్తోంది. అలాగే..మంత్రాలయం నియోజకవర్గంలో మొత్తం 53 పాఠశాలల్లో రూ.29.08కోట్లతో..245 అదనపు గదులు నిర్మిస్తున్నారు.వీటి నిర్మాణాలు పూర్తయితే విద్యార్థులకు తరగతి గదుల సమస్య కొంతమేర తీరుతుంది.

మౌలిక వసతుల కోసం టిన్ కాంపోనెంట్ నిధులు..

పాఠశాలల్లో మౌలిక వసతులను కల్పించేందుకు ప్రభుత్వం టిన్ కాంపోనెంట్ నిధులను కూడా ప్రభుత్వం సమకూర్చింది. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను బట్టి ఒక్కో పాఠశాలకు రూ.12 లక్షల నుంచి రూ.16 లక్షలు వరకు కేటాయిస్తుంది. వీటి ద్వారా విద్యార్థుల సౌకర్యార్థం టాయిలెట్, మూత్రశాలలు, సంపు, నీటి సౌకర్యం, వంటగది, విద్యుత్, ప్రహరీ వంటివి సమకూర్చాల్సి ఉంటుంది. మొదటి విడతలో పనులకు నోచుకోని పాఠశాలలను గుర్తించి అయా పాఠశాలల్లో ఈ పనులు చేస్తున్నారు. ఆదోని మండలంలో 4 పాఠశాలలు, కౌతాళంలో మండలంలో 12 , కోసిగిలో మండలంలో 7, మంత్రాలయం మండలంలో 4, పెద్దకడబూరు మండలం 3 పాఠశాలల్లో అదనపు తరగతి గదులతో పాటు మౌలిక వసతులు కల్పించేలా పనులు జరుగుతున్నాయి.

గదుల నిర్మాణాలు ఇలా..

- ఆదోని నియోజకవర్గంలో పురపాలక ఉన్నత పాఠశాలలో రూ.1.70 కోట్లతో 14 తరగతి గదుల నిర్మాణాలు జరుగుతున్నాయి.
- నెహ్రూమెమోరియల్ ఉన్నత పాఠశాలలో రూ.1.70 కోట్లతో 14 తరగతి గదులు.
- ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో రూ.2.20 కోట్లతో 18 అదనపు తరగతి గదులు
- ఆర్‌ఆర్ లేబర్ కాలనీ పురపాలక ఉన్నత పాఠశాలలో రూ.1.70 కోట్లతో 14 అదనపు తరగతి గదుల నిర్మాణాలు జరుగుతున్నాయి.
- దొడ్డనగేరి, ధణాపురం కల్లుబావి వంటి పాఠశాలల్లో తరగతి గదుల నిర్మాణ పనులను చేపడుతున్నారు.
- కోసిగి మండలంలోని 18 పాఠశాలల్లో రూ. 9.60 కోట్లతో 83 అదనపు తరగతి గదుల నిర్మాణాలు జరుగుతున్నాయి .
- కౌతాళం మండలంలో 16 పాఠశాలల్లో రూ.7.10 కోట్లతో 59 అదనపు తరగతి గదులు నిర్మిస్తున్నారు.
- మంత్రాలయం మండలంలోని 10 పాఠశాలల్లో రూ. 5.53 కోట్లతో 46 అదనపు తరగతి గదుల పనులు జరుగుతున్నాయి.
- పెద్దకడబూరు మండలంలోని 9 పాఠశాలల్లో రూ.6.85 కోట్లతో 57 అదనపు తరగతి గదుల పనులు వేగంగా సాగుతున్నాయి


గదుల కొరత తీరుతుంది



మొదటి విడతలోనే మౌలి క వసతులతో కూడిన పనులు చేపట్టాం. రెండవ విడతలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా 14 తరగతి గదుల నిర్మాణాలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. గదుల నిర్మాణాలు పూర్తయితే సమస్య కొంత వరకు తీరుతుంది. గదుల నిర్మాణాలు పూర్తి చేసి త్వరలోనే విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నాం.

– అలీం సిద్దిఖీ ప్రధానోపాధ్యాయుడు ఎస్‌ఎంహెచ్ పాఠశాల

నిర్మాణాల విషయంలో జాప్యం తగదు



విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అదనపు తరగతి గదులు, మౌలిక వసతులను కల్పిస్తున్నాం. గదుల నిర్మాణంలో జాప్యం చేయడం తగదు. విద్యార్థులకు మూత్రశాలలు, తాగునీరు వంటి మౌలిక వసతులు కల్పించే పనులు ఈ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. నాడు-నేడు పనులు చేపడుతున్న అయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మౌలిక వసతులతో పాటు అదనపు తరగతి గదుల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలి.

– బి.శివరాములు, ఎంఈఓ

అవినీతిరహిత పాలనే ప్రభుత్వ లక్ష్యం



హనుమాన్‌నగర్‌లో లబ్ధి పొందిన పథకాలను చదివి వినిపిస్తున్న ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి

ఆదోనిటౌన్ : రాష్ట్రంలో అవినీతిరహిత పాలన అందించడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యంగా పెట్టుకున్నారని, అందుకోసమే లబ్ధిదారులకు పథకాలకు సంబంధించిన సొమ్మును నేరుగా వారి ఖాతాల్లో జమ చేస్తున్నారని, దీంతో మోసానికి తావుండదని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని 42వ వార్డు హనుమాన్‌నగర్‌లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి.. పథకాలు, పాలనతీరు, లబ్ధి పొందిన మొత్తం తదితర వాటిని వివరించారు. అలాగే సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ గతంలో పథకాలు పొందాలంటే.. దరఖాస్తు నుంచి చేతికందే వరకు లంచం ఇవ్వాల్సి వచ్చేదని, ప్రస్తుతం అలాంటివేవీ లేకుండా, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్ధిదారులకు అందజేస్తున్నారని చెప్పారు. తేడాను మీరే గమనించాలని, ఎవరు చిత్తశుద్ధితో పాలన సాగిస్తున్నారో గుర్తించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బోయ శాంత, పట్టణ గౌరవాధ్యక్షుడు చంద్రకాంత్‌రెడ్డి, పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ పోలకల్ రేణుక, సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, పట్టణాధ్యక్షుడు దేవా, మార్కెట్‌యార్డు చైర్మన్ మజర్‌అహ్మద్, కౌన్సిలర్లు లోకేశ్వరి, రాజేశ్వర్‌రెడ్డి, నాయకులు శ్రీలక్ష్మి, జిలేకాబి, శ్రీదేవి, రఘు, రామలింగేశ్వరయాదవ్, రవిరెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ అనుపమ, ఎంఈ నాగభూషణ్‌రెడ్డి పాల్గొన్నారు.

ఓటర్ హెల్ప్‌లైన్ యాప్ వినియోగించండి



మాట్లాడుతున్న సబ్‌కలెక్టర్ అభిషేక్‌కుమార్

ఆదోని రూరల్ : యువతీ యువకులు తమ వివరాలను ఓటర్ మొబైల్ హెల్ప్‌లైన్ యాప్‌లో నమోదు చేసుకుని ఓటరుగా నమోదు చేసుకోవాలని ఆదోని సబ్‌కలెక్టర్, ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ అభిషేక్ కుమార్ తెలిపారు. శుక్రవారం స్థానిక కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. మొబైల్‌లో ప్లేస్టోర్ నుంచి హెచ్‌టీటీపీఎస్://ప్లే డాట్ గూగుల్ డాట్ కామ్ లేదా యాప్ స్టోర్ నుంచి హెచ్‌టీటీపీఎస్:// యాప్స్ డాట్ యాపిల్ డాట్ కామ్/ఇన్/యాప్/ఓటర్-హెల్ప్‌లైన్/ఐడీ1456535004 ద్వారా లాగిన్ అయ్యి వివరాలను నమోదు చేయవచ్చన్నారు. 2024 జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు వయస్సు నిండే యువకులు ఓటర్ మెల్ప్ లైన్ మొబైల్ యాప్ ద్వారా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ యాప్ ద్వారా ఇంటి నంబర్‌లు, ఓటర్ల వయస్సు, పోలింగ్ బూత్ మార్పునకు, ఏదైనా తప్పులు జరిగి ఉంటే వాటిని కూడా సరి చేసుకోవచ్చని చెపపారు. ఫారం-6బీ ఓటర్ ఆధార్ అనుసంధాన ప్రక్రియ కూడా యాప్ ద్వారా చేసుకోవచ్చన్నారు.

జగనన్నతోనే సామాజిక న్యాయం



పోస్టర్లు విడుదల చేస్తున్న బడుగు బలహీన వర్గాల ఐక్యవేదిక నాయకులు

ఆలూరు రూరల్: సామాజిక న్యాయం జగనన్నతోనే సాధ్యమని కర్నూలు జిల్లా బడుగు బలహీన వర్గాల ఐక్యవేదిక జిల్లా నాయకులు సుభాష్ చంద్రబోస్, ధనుంజయ, వైఎస్సార్ సీపీ నాయకులు లక్ష్మికాంతయ్య అన్నారు. శుక్రవారం స్థానిక ఉమా కల్యాణ మండపంలో ఆ సంఘం ఆలూరు నాయకుడు రామాంజనేయులు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ నెల 23వ తేదీన ఎమ్మిగనూరులోని సోమప్ప మెమోరియల్ హాల్‌లో 'సామాజిక న్యాయం-జగనన్నతోనే సాధ్యం' అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ మేరకు పోస్టర్లను విడుదల చేశారు. వారు మాట్లాడుతూ.. రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రజా ప్రతినిధులు, మేధావులు, విద్యార్థులు, యువత, ఉద్యోగులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొనాలని కోరారు. తమ సామాజిక వర్గాలకు జరిగిన రాజకీయ, సామాజిక, సంక్షేమ అభివృద్ధిపై చర్చించాలన్నారు. రాబోయే ఎన్నికల్లో బడుగు బలహీన వర్గాలన్నీ ఏకమై వైఎస్సార్‌సీపీకి మరోసారి అఖండ విజయం అందించేందుకు కృషి చేయాలన్నారు. నాయకులు గోవిందప్ప, శివ, ఆంజినేయులు, గాదిలింగప్ప, నాగేంద్ర, వరుణ్ తదితరులు ఉన్నారు.

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోండి

ఆలూరు రూరల్: విద్యార్థులు, పోటీ పరీక్షలు సిద్ధమయ్యే యువత గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రంథాలయ చైర్మన్ సుభాష్ చంద్రబోస్ సూచించారు. ఆయన శుక్రవారం ఆలూరులోని గ్రంథాలయంను సందర్శించి రికార్డులు పరిశీలించారు.ఆయన మాట్లాడుతూ పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే యువత కోసం తగిన పుస్తకాలను గ్రంథాలయంలో అందుబాటులో ఉంచామన్నారు. ఆలూరు గ్రంథాలయ అధికారి వెంకటేశ్వర్లు సిబ్బంది ఉన్నారు.

పాము కాటుతో వ్యక్తికి అస్వస్థత

కోసిగి: మండలంలోని దుద్ది గ్రామానికి చెందిన దేశాయి వెంకటేష్ అనే వ్యక్తి పొలంలో పనులు చేస్తుండగా పాము కాటు వేసింది. శుక్రవారం దేశాయి వెంకటేష్..కోసిగికి చెందిన ఓ రైతు పొలంలో కూలీ పనులకు వెళ్లాడు. అక్కడ వేరుశనగ బెల్లి వేసే పనులు చేస్తుండగా పాము కాటు వేసినట్లు గుర్తించాడు. తీవ్ర అస్వస్థతకు గురి కావడంతో వెంటనే కోసిగి ఆసుపత్రికి తీసుకొచ్చి వైద్య సేవలు అందించారు. యన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు తెలిసింది.

కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై హర్షం

ఆదోని అర్బన్: స్వర్ణకారులకు పీఎం విశ్వకర్మ స్కీం కింద రుణాలను మంజూరుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంపై స్వర్ణకారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం పట్టణంలోని భీమా సర్కిల్‌లో విశ్వకర్మ సమాజం సభ్యులు ప్రధానమంత్రి నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు విట్టా రమేష్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మలేకర్ శ్రీనివాసులు, బీజేపీ జిల్లా కార్యదర్శి నాగరాజుగౌడ్ మాట్లాడుతూ పథకం సెప్టెంబర్ 17న విశ్వకర్మ జయంతి నుంచి ప్రారంభమవుతుందని తెలిపారు.

25న ఏఐఎస్‌ఎఫ్ జిల్లా మహాసభలు

ఆదోని సెంట్రల్: ఈనెల 25వ తేదీన నిర్వహించనున్న ఏఐఎస్‌ఎఫ్ జిల్లా నిర్మాణ మహాసభలను జయప్రదం చేయాలని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీరాములుగౌడ్, జిల్లా సహాయ కార్యదర్శులు విజేంద్ర, షాబీర్ బాషా పిలుపునిచ్చారు. శుక్రవారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆవరణలో జరిగిన సమావేశంలో కరపత్రాలను విడుదల చేశారు. వారు మాట్లాడుతూ జిల్లా మహాసభలు కర్నూలులోని ఎస్టీయూ భవన్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు. నాయకులు వీరేష్, గోవర్దన్, వీరేంద్ర, మహేష్ పాల్గొన్నారు.

హిందూ సంప్రదాయానికి ప్రతీక భజనలు

మంత్రాలయం: హిందూ సంప్రదాయం ఎంతో గొప్పదని, భజనలు ఆ సంప్రదాయానికి ప్రతీకగా వర్ధిల్లుతున్నాయని ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం శ్రీమఠం రాజాంగణ భవనంలో అఖండ హరినామ భజన సంకీర్తన కార్యక్రమం జరిగింది. 40 భజన మండళ్లు, 501 మందితో హరినామ కీర్తనాలాపనలు గావించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకునేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. భక్తి భావం పెంపొందేందుకు ఇలాంటి ఆనవాయితీ ఆచారాలు దోహదపడతాయన్నా రు. ఆర్గనైజర్ రామగోవిందు, కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఎస్ఐవేణుగోపాల్‌రాజు పాల్గొన్నారు.

యువతి ఆత్మహత్యా యత్నం

కోసిగి: మండలంలోని చిన్న భూంపల్లి గ్రామానికి చెందిన ఉశేని, అంపమ్మ దంపతుల కుమార్తె నాగలక్ష్మి అనే యువతి ఇంట్లో పురుగు మందు తాగి ఆత్మహత్యకు యత్నించింది. టైలర్‌గా పనిచేస్తూ తల్లిదండ్రులకు చేదోడుగా ఉంటోంది. శుక్రవారం ఇంట్లోనున్న పురుగుమందు సేవించి ఆపస్మారక స్థితిలో పడిపోయింది. గమనించిన కుటుంబ సభ్యులు కోసిగి పీహెచ్‌సీలో ప్రథమ చికిత్స చేయించి మెరుగైన వైద్యం కోసం 108 అంబులెన్స్‌లో మెరుగైన వైద్యం కోసం ఆదోని ఏరియా ఆసుపత్రి తరలించారు. పరిస్థితి నిలకడగా ఉందని బంధువులు తెలిపారు.

శ్రావణమాసం పేరుతో గుడ్డుకు ఎసరు

పెద్దకడబూరు: శ్రావణమాసం పేరుతో ఏజెన్సీ నిర్వాహకులు కోడిగుడ్లుకు ఎసరు పెట్టారని రాయలసీమ అభ్యుదయ విద్యార్థి ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి ఖాజా మండిపడ్డారు. మండలంలోని జాలవాడి, కంబలదిన్నె, కంబదహాల్, హెచ్.మురవణి గ్రామాల్లోని పాఠశాలలను శుక్రవారం సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న జగనన్న గోరుముద్ద పథకం అమలు గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ శ్రావణ మాసంలో చాలా మంది విద్యార్థులు ఉరుకుంద ఈరన్నస్వామి పేరుతో గుడ్లను తీసుకోవడం లేదని చెప్పి గుడ్లు సరఫరా చేయకపోవడం సరికాదన్నారు.

వేడుకగా గోపుర కలశ స్థాపనోత్సవం





ప్రత్యేక అలంకరణంలో ఆంజనేయ స్వామి, హోమ గుండానికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి

కోసిగి: మండలంలోని సజ్జలగుడ్డం గ్రామంలో శ్రీ మార్లబండ ఆంజనేయ స్వామి ఆలయ గోపుర కలశ స్థాపనోత్సవాలు శుక్రవారం వైభవంగా నిర్వహించారు. వేకువజాము నుంచి వేదపండితులు రఘునందన ఆచార్ ఆధ్వర్యంలో ఆలయంలో స్వామి వారికి జలాభిషేకం, పంచామృతాబిషేకం, వెండి కవచ అలంకరణ, ఆకు పూజలు నిర్వహించి మహా మంగళ హారతులతో విశేష పూజలు చేపట్టారు. అంతకు ముందుగా రెండు రోజుల నుంచి ఆలయ ప్రాంగణంలో హోమాలు జరిపించారు. అనంతరం ఉదయం మేళతాళాలు, డప్పు వాయిద్యాలతో గోపుర కలశ స్థాపన చేపట్టి పూజలు చేశారు. పూజలకు ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ పెద్దలు ఎమ్మెల్యేను సన్మానించారు.భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బెట్టన గౌడ, ఎంపీపీ ఈరన్న, ఆర్లబండ సహకార సంఘం అధ్యక్షుడు నాడుగేని నరసింహులు, నాయకులు మాణిక్యరాజు, జగదీష్ స్వామి, మంగమ్మ, జేకే మల్లయ్య, ముక్రయ్య, జాంబవంతు, వెంకటేష్, దొడ్డి నరసన్న, మల్లికార్జున గౌడ, మూగలదొడ్డి సోమేష్ పాల్గొన్నారు.

ఉప ఎన్నికకు ఏర్పాట్లు సిద్ధం



పోలింగ్ కేంద్రాలకు తరలివెళుతున్న సిబ్బంది



కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

కౌతాళం: మండలంలోని బదినేహాల్ గ్రామంలో సర్పంచ్ ఎన్నికకు, రౌడూరు గ్రామంలో వార్డు మెంబర్ స్థానానికి శనివారం ఉప ఎన్నికలు జరుగనున్నాయి. ఇందుకు సంబంధించి అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. బదినేహాల్‌లో మొత్తం 3,171 ఓట్లు ఉన్నాయి. ఇందుకు 6పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశారు. రౌడూరు పంచాయతీలోని 6వ వార్డుకు ఉప ఎన్నిక జరుగుతుండగా ఇక్కడ 166 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ఇందు కోసం ఒక పోలింగ్ బూత్ ఏర్పాటు చేసినట్లు ఎంపీడీఓ సుబ్బారాజు తెలిపారు. ఉదయం 7 నుంచి 1గంట వరకు ఓటింగ్ జరుగుతుందని, 2 గంటల నుంచి కౌంటింగ్ ఉంటుందని చెప్పారు.

ఆదోనిరూరల్ : మండలంలోని పెద్దతుంబళం 14వ వార్డు, బసాపురం గ్రామంలో 2వ వార్డుకు శనివారం ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ గీతావాణి తెలిపారు. పెద్దతుంబళంలో 14వ వార్డుకు రాజు, అంజినయ్య బరిలో నిలిచారు. బసాపురంలో రెండో వార్డుకు ఈరమ్మ, జ్యోతమ్మ పోటీలో ఉన్నారు. శనివారం ఓటంగ్ అనంతరం కౌంటింగ్, ఫలితాలు వెల్లడిస్తామని ఎంపీడీఓ పేర్కొన్నారు.

ఉప ఎన్నికకు భారీ పోలీసు బందోబస్తు

కౌతాళం: మండలంలోని బదినేహాల్ సర్పంచ్ ఉప ఎన్నికకు భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు కోసిగి సీఐ ఎరిషావలి తెలిపారు. కౌతాళం ఎస్ఐ నరేంద్రకుమార్‌రెడ్డితో పాటు మరో నల్గురు ఎస్‌ఐలు 60 మంది పోలీసులతో బందబస్తు ఏర్పాటు చేశామని, అలాగే రౌడూరు గ్రామంలో వార్డు మెంబరు ఎన్నిక కోసం అక్కడ కూడా ఒక ఎస్ఐతో పాటు ఐదుగురు పోలీసులను బందబస్తు కోసం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. శుక్రవారం సాయంత్రం బదినేహాల్‌లో పోలీసు సిబ్బందితో కలిసి కవాతు నిర్వహించారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి



మురుగు కాలువను పరిశీలిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ రఘురాం రెడ్డి, సిబ్బంది

దేవనకొండ: ఇంటి పరిసరాలను ప్రజలు శుభ్రంగా ఉంచుకోవాలని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ రఘురాం రెడ్డి సూచించారు. ఈ మేరకు శుక్రవారం దేవనకొండలో డ్రైడే - ఫ్రైడే కార్యక్రమం నిర్వహించారు. మురుగు కాలువలు, నిల్వ నీటిని వైద్య సిబ్బందితో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దోమకాటు ప్రమాదకరమని, దోమకాటు వల్ల మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా తదితర జబ్బులు వస్తాయన్నారు. ప్రజలు రాత్రివేళల్లో దోమ తెరలను వాడాలని సూచించారు. మెడికల్ ఆఫీసర్ కళ్యాణ్, మలేరియా సబ్‌యూనిట్ అధికారి సాయిబాబా, హెల్త్ ఎడ్యుకేటర్ ఈశ్వరయ్య, సూపర్‌వైజర్ హనుమంతమ్మ, ఏఎన్‌ఎం వెంకటమ్మ, ఆశావర్కర్లు ఉన్నారు.

జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలి

పెద్దకడబూరు : మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని ఏఐఎస్‌ఎఫ్ తాలుకా అధ్యక్షుడు వీరేష్ డిమాండ్ చేశారు. స్థానిక ఆదర్శ పాఠశాల ఎదుట జిల్లా మహాసభలను జయప్రదం చేయాలంటూ శుక్రవారం పోస్టర్లను విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో జూనియర్ కళాశాల లేక చాలామంది విద్యార్థులు చదువులను కొనసాగించలేకపోతున్నారన్నారు. ఈ నెల 25, 26 తేదీల్లో కర్నూల్‌లో జరిగే ఏఐఎస్‌ఎఫ్ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. నాయకులు వీరేష్, నరసింహులు, రాము, రాజేష్‌కుమార్, బాలాజీ, విజయ్ పాల్గొన్నారు.